# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

మంగళవారం 26 08 2025

సంపుటి 1 సంచిక 118

పేజీలు : 02

UDYAM / TS-09-0148996


## చరిత్రలో ఈ రోజు



1451: అమెరికా ఖండాన్ని కనుగొన్న క్రిష్టోఫర్ కొలంబస్ జననం

1873: తెర మీది బొమ్మకు తగ్గట్లుగా శబ్దాన్ని జత చేసే 'ఫోనో ఫిల్మ్' ప్రక్రియను కనుగొన్న లీ డి ఫారెస్ట్ జననం.(మ.1961)

1906: పోలియో వ్యాధికి టీకా మందును కనుగొన్న వైద్యుడు ఆల్బర్ట్ బ్రూస్ సాబిన్ జననం



1910: రోమన్ కేథలిక్ సన్యాసిని, మానవతావాది, కరుణామయి మదర్ తెరిస్సా జననం.(మ.1997).(చిత్రంలో)

1920: ప్రసిద్ధ కవి, రచయిత ఏల్చూరి సుబ్రహ్మణ్యం జననం.(మ.1955)

1963: భారతదేశంలో రెండవ అత్యున్నత పురస్కారం కీర్తిచక్ర పొందిన మొట్టమొదటి సైనికేతర పౌరుడు వాడపల్లి వెంకటేశ్వరరావు జననం.(మ.2008)

# ఓయూ పునర్మిణానికి సిద్ధంగా ఉండాలి

## వర్శిటీలో కలియతిరిగిన రేవంత్ రెడ్డి.. అవసరమైతే 1000 కోట్లు ఇస్తాం: సీఎం

**దశ ఓయూ/హైద్రాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధిపై పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రూ.1000 కోట్లు కావాలన్నా ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఓయూను స్థాయిని స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాల స్థాయికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. విద్యాశాఖ కోసం ఏడాదికి రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. నేటి ఉదయం ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో కొత్తగా నిర్మించిన దుందుభి, భీమా హాస్టల్ భవనాలను రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం అక్కడే డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఉస్మానియా యూనివర్సిటీ లేకపోతే తెలంగాణ రాష్ట్రమే ఉండేది కాదు. ఈ యూనివర్సిటీ తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి. యూనివర్సిటీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఇంజనీర్స్ కమిటీని ఏర్పాటు చేసి అంచనాలు తీసుకురమ్మని ఆదేశించాను. మీ అవసరాలు ఏవైనా ఉంటే చెప్పండి, మేము నిధులు మంజూరు చేస్తాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు. యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళనల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నేను మళ్లీ ఉస్మానియా యూనివర్సిటీకి వస్తాను. ఆర్ట్స్ కాలేజీ వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నేరుగా నిధులు కేటాయిస్తానని భరోసా ఇచ్చారు. ఆరోజు నిరసనలు తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి. ఆ రోజు యూనివర్సిటీలో ఒక్క పోలీస్ కూడా కనిపించకూడదని డీజీపీని ఆదేశిస్తున్నాను. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే ధైర్యం నాకుంది. విద్యా ప్రమాణాలు పెంచాలంటే ఏం చేయాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీ విలువైన సలహాలు, సూచనలు యూనివర్సిటీ ద్వారా ఇవ్వాలని' సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.



### ఉద్యమాన్ని నిలబెట్టింది మీరే..

ఉస్మానియా యూనివర్సిటీ అంటే తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యామ్నాయ పదం. ఓయూ, తెలంగాణ పదాలు అవిభక్త

..మిగతా 2వ పేజీలో →



## జిల్లా అభివృద్ధి కాకుండా మంత్రి పదవి అడుకోవ్కడం ఏంటి?

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పై మాజీ ఎంపీ బూర నర్సయ్య విమర్శలు

**దశ, చౌటుప్పల్:** నల్గొండ ప్రజల కోసం జిల్లా అభివృద్ధి గురించి అడగకుండా మంత్రి పదవి అడుక్కోవడం ఏంటి?, ఆయన తీరు చూస్తుంటే నల్గొండ వాసులుగా మాకే సిగ్గనిపిస్తుంది. రాజగోపాల్ రెడ్డికి అంత సత్తా ఉంటే పదవికి రాజీనామా చేసి సొంతగా నిలబడాలనీ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఘాటుగా విమర్శించారు. నల్గొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండలంలో నూతన భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని మాజీ పార్లమెంట్ సభ్యులు డా. బూర నర్సయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహాన్ని ప్రదర్శించారు.

వివరాలు 2లో

## ఉచితంగా వినాయక మండపాలకు లడ్డూ పంపిణీ

గోల్కొండ జిల్లా కౌన్సిల్ మెంబర్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంజి రఘునాథ్.. ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వినాయక లడ్డు ప్రసాదాన్ని తయారు చేసి వినాయక మండపాల నిర్వాహకులకు ఉచితంగా అందజేస్తున్నారు. ప్రతి సంవత్సరం వినాయక లడ్డూలను వినాయక మండపాలు నిర్వాహకులకు ఉచితంగా అందజేయడం ఆనవాయితీగా వస్తుందని గంజి రఘునాథ్ తెలిపారు.

**దశ, హైదరాబాద్**



## ప్రణవ్ నివాసానికి అగ్ర నాయకులు..

### సింగాపూర్లో ఘనంగా స్వాగతం

**దశ, హుజురాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజా జనహిత రెండవ విడత పాదయాత్ర కార్యకర్తల్లో మంచి జోష్ నింపింది.చొప్పదండి నియోజకవర్గంలో పాదయాత్ర ముగించుకొని వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గానికి వెళ్ళే క్రమంలో హుజూరాబాద్ మండలం సింగాపూర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఏఐసిసి తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఇతర నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు. సింగపూర్ పంచాయతీ కార్యాలయం నుండి ప్రణవ్ నివాసానికి ర్యాలీగా వెళ్లారు. అగ్ర నాయకుల పర్యటనతో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీలో మంచి జోష్ నింపింది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కి మెజారిటీ స్థానాలు వచ్చేలా కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,మహిళా నాయకురాళ్లు,బ్లాక్ కాంగ్రెస్,బీసీ,ఎస్సీ,మైనారిటి,యువజన,ఎన్ఎస్యూఐ,సేవాదళ్,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలు పర్యావరణానికి మేలు

### ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**దశ, యాదగిరిగుట్ట:** పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ కోసం గణేష్ చతుర్థి సందర్భంగా మట్టి వినాయకుని విగ్రహాలు నెలకొల్పు కోవడం.. పూజించుకోవడం మంచిదని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్టలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఐ వి ఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్తు చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో తయారుచేయబడిన మట్టి వినాయకుని విగ్రహాలను ఐలయ్యతో పాటు భువనగిరి పార్లమెంటు సభ్యుడు చా మల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అయిలయ్య మాట్లాడుతూ ఎంత పెద్ద ఎత్తున విగ్రహం ఉన్నది.. ఎలాంటి రంగులు వాడుతున్నామన్నది. ముఖ్యం కాదు... భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో ఆధ్యాత్మిక చింతనతో గణేష్ చతుర్థి జరుపుకుంటున్నాం అన్నదే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మట్టి విగ్రహాలను ప్రోత్సహించి పర్యావరణాన్ని కాపాడాలని కొరారు. పర్యావరణ పరిరక్షణ కోసం వంగపల్లి అంజయ్య స్వామి చేస్తున్నా కృషిని ప్రజాప్రతినిధులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పులిగిళ్ళ శివ నాగేందర్ , లెంకలపల్లి శ్రీనివాస్, చందా సాయిబాబా, బెజగం శివ కుమార్,వై మోహన్,యూ నర్సింహులు, వి .లక్ష్మయ్య తో పాటు నాయకులు శ్రీరామ్ మూర్తి గౌడ్,భరత్ గౌడ్,భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.వంగపల్లి అంజయ్య స్వామి గత రెండు మూడు దశాబ్దాల కాలంగా చేస్తున్న కార్యక్రమాలను ఎంపీ ప్రత్యేకంగా అభినందిచారు.


## రేవ్ పార్టీ నిందితుల్లో ఒకరు డిప్యూటీ తహశిల్దార్!

### ఇద్దరు ఐటి ఉద్యోగులు: మాదాపూర్ డీసీపీ వినీత్

**దశ, హైదరాబాద్:** ఈగల్, గచ్చిబౌలి పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి రేవ్ పార్టీ భగ్నం చేశారు. రాజేశ్వరి నిలయం అనే సర్వీస్ అపార్ట్మెంట్ లో రైడ్ నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని మాదాపూర్ డీసీపీ వినీత్ వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిలో డ్రగ్ ఫెడ్లర్లు తేజ, విక్రమ్, ముగ్గురు వినియోగదారులు నీలిమ, పురుషోత్తం, భార్గవ్ ఉన్నారు. ట్రాన్స్పోర్టర్ చందన్ కూడా



ఉన్నారు.. నిందితుల వారి వద్ద నుండి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నాం. 20గ్రాముల కొకైన్, 08 ఎక్సటసీ పిల్స్, మూడు గ్రాముల ఎండిఎంయే సీజ్ చేశాము. ఈ కేసులో బెంగళూరుకు చెందిన రాహుల్, మణిదీప్ ఇద్దరు పరారీలో ఉన్నారు. తేజ విక్రమ్, రాహుల్ అనే బెంగళూరుకు చెందిన సప్లయర్ నుండి డ్రగ్స్ కొనుగోలు చేశారు. విక్రమ్, తేజ, నీలిమ డ్రగ్స్ ప్రొక్యూర్ చేసి గోవా రాజమండ్రి లలో రేవ్ పార్టీలు నిర్వహించేవారు. తేజ న్యూ ఇయర్ సందర్భంగా గోవా లో ఒక రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ కేసులు మణిదీప్ అనే నిందితుడు డిప్యూటీ తాసిల్దార్ గా పని చేస్తున్నాడు . బ్లూటో థియాన్ ఇంజెక్షన్ మాటున డ్రగ్స్ తీసుకు వచ్చారని అయన అన్నారు.



# పదేళ్లలో 32 వేల కిలోల బంగారం సీజ్


### 35,888 కేసులు నమోదు చేసిన కేంద్ర ఆర్థికశాఖ..

### పదేళ్లలో ఇంత బంగారం ఉండిపోయిందంటే ...

### ఎవరూ క్లెయిమ్ చేసుకోలేదనే అర్థం.

**దశ, ముంబై:** లేక్కలు చూస్తే చుక్కలు కనిపిస్తాయి. మాకో లెక్కుంది.. కానీ బంగారం మాత్రం లెక్క పెట్టలేనంత ఉంది అంటోంది కేంద్ర ఆర్థిక శాఖ. ఒకటి కాదు రెండు కాదు...వేల కిలోల బంగారం పట్టుబడింది. అది కూడా మన దేశంలోనే! నమ్మలేకపోతున్నారా? ఇది కేంద్ర ఆర్థిక శాఖ చెప్పిన పచ్చి నిజం. గత పదేళ్లలో అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ పసిడి కొండకు సంబంధించిన లెక్కలను వెల్లడించింది. వేల కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది.కిలో బంగారం చూసి ఉంటారు. నగల షాపుకు వెళితే పది కిలోల నుంచి మహా అయితే వంద కిలోల బంగారు నగల దాకా చూసి ఉంటారు. అయితే కేంద్ర ఆర్థిక శాఖ దగ్గరున్న పసిడి కొండను చూస్తే కళ్లు తిరిగి పడిపోవడం ఖాయం. దేశవ్యాప్తంగా అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ బంగారం...ప్రభుత్వం దగ్గర గుట్టలుగుట్టలుగా పేరుకుపోయింది. అది ఏకంగా పుత్తడి కొండంత అయింది. గత పదేళ్లలో అధికారులు సీజ్ చేసిన బంగారం... అక్షరాలా 31,772.34 కిలోలట..! 2015 నుంచి 2025దాకా పట్టుబడ్డ గోల్డ్ ఇది. అత్యధికంగా 2023-24లో 4,971.68 కిలోల బంగారం సీజ్ చేశారు అధికారులు. దీనికి సంబంధించి 35,888 కేసులు నమోదు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ...తాజాగా విడుదల చేసిన లెక్కల్లో తెలిపింది.

**ఏ సంవత్సరంలో ఎంత మొత్తంలో సీజ్ చేశారంటే**





బంగారం అక్రమ తరలింపునకు సంబంధించి... 2015-16లో 2,815 కేసులు నమోదు కాగా, 2,972.07 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. 2016-17లో కేసుల సంఖ్య 1,573కి తగ్గినా, 1,520.24 కిలోల బంగారం పట్టుబడింది. 2017-18లో 3,131 కేసులతో పాటు 3,329.46 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2018-19లో కేసులు 5,092కి పెరిగి, 4,292.29 కిలోల బంగారం సీజ్ చేశారు. 2019-20లో 4,784కేసులు నమోదై 3,626.85 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2020-21లో కేసుల సంఖ్య 2,034కి తగ్గి, 1,944.39 కిలోల బంగారం మాత్రమే పట్టుబడింది. 2021-22లో 2,236 కేసులతో 2,172.11 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2022-23లో కేసులు 4,619కి పెరిగి, 4,342.85 కిలోల బంగారం సీజ్ చేశారు. అత్యధికంగా 2023-24లో 6,599 కేసులు నమోదు కాగా, 4,971.68 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. 2024-25లో కేసుల సంఖ్య 3,005గా ఉండగా, 2,600.40 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు.సాధారణ సమయాల్లో అక్రమంగా తరలించే బంగారం పట్టుబడితే దాన్ని ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగిస్తారు పోలీసులు. అలాగే స్మగుల్డ్ గోల్డ్, ఇక ఎన్నికల సమయాల్లో పట్టుబడ్డ గోల్డ్‌ని కూడా ఐటీ శాఖకు అప్పగిస్తారు. ఐటీ డిపార్ట్‌మెంట్ దానిపై విచారించి, అది సక్రమమే అని తేలితే, ఓనర్లకు ఆ బంగారాన్ని అప్పగిస్తుంది. అయితే గత పదేళ్లలో దాదాపు 32 వేల కిలోల బంగారం ఐటీ శాఖ దగ్గరే ఉండిపోయిందంటే, ఆ గోల్డ్‌ని ఎవరూ క్లెయిమ్ చేసుకోలేదనే అర్థం. అంటే దేశంలో అక్రమంగా ఎంత బంగారపు లావాదేవీలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. దీని విలువ 32 వేల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా.ఈ గణాంకాలు చూస్తే, కొన్ని సంవత్సరాల్లో కేసుల సంఖ్య తగ్గినా, బంగారం స్వాధీనం పరిమాణం ఎక్కువగా ఉండటం గమనించదగ్గ విషయం. ఇది అక్రమ రవాణా మార్గాల్లో మార్పులు, తనిఖీల తీవ్రత, అంతర్జాతీయ ధరల ప్రభావం వంటి అంశాల మీద, గోల్డ్ స్మగ్లింగ్ ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

## ఘనంగా బోనాల పండుగ

### వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

**మోతె దశ :** ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో కోదాడ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా మోతే మండలంలోని సిరికొండ గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో ఆమె బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... గ్రామంలో కులాలకు, మతాలకు, అతీతంగా గ్రామ దేవతలను పూజిస్తూ ఐక్యతగా ఉండి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈథయ్య, మధుసూదన్ రెడ్డి, బొర్ర మధుసూదన్, గడ్డం రాంరెడ్డి, బెల్లం వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, మండల సోషల్ మీడియా కన్వీనర్ అర్వపల్లి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## 5న మిలాద్ నబీ

**దశ, హైదరాబాద్:** రబీ ఉల్ అవ్వల్ 1447 AH/2025 నెలవంక కనిపించినట్లు మర్కాజీ రూట్ఎహిలాల్ కమిటీ (మూన్ సైటింగ్ కమిటీ), మజ్లిస్ఎఉలమాఎడక్కన్ ప్రకటించింది. రబీ ఉల్ అవ్వల్ ఆగస్టు 25 సోమవారం నుంచి ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని మొజ్జం జాహి మార్కెట్‌లోని హుస్సేని భవనంలో ఉన్న కమిటీ అధ్యక్షుడు అల్లామా సయ్యద్ హసన్ ఇబ్రహీం హుస్సేని క్వాద్రి (సజ్జాద్ పాషా) కార్యాలయంలో జరిగిన సమావేశం తర్వాత ఈ ప్రకటన వెలువడింది. ప్రవక్త ముహమ్మద్ (స) జన్మదినమైన ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీ, ఈ సంవత్సరం సెప్టెంబర్ 5 శుక్రవారం నాడు వస్తుంది. సో.. సెప్టెంబర్ 5న మిలాద్ ఉన్ నబీ జరుపుకోనున్నారు.

దశ
నిజం.. నిర్భయంగా..

02
మంగళవారం
26-8-2025
WWW.
DASHANEWS
.COM



## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయిలో ఉండాలి

❖ కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్

**దశ సూర్యాపేట ప్రతినిధి:** గురుకులాలలో చదివిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కోహన్స్ స్వచ్ఛంద సంస్థ 12 లక్షల రూపాయల విలువ చేసే 276 డ్యూయల్ డెస్క్ బెంచీలను చివ్వేముల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల,కళాశాల కు వితరణ ఇచ్చారు . రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ చివ్వేముల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను రాష్ట్ర స్థాయిలో మోడల్ గా నిలపాలన్నదే తమ ధ్యేయమని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకులు సాధించి సూర్యాపేట జిల్లాకు గుర్తింపు తేవాలన్నారు . ఈ కార్యక్రమంలో స్పైడ్ ఇండియా ఫౌండర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ సి ఓ విద్యా రాణి, మాజీ కౌన్సిలర్, పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ పునర్నిర్మాణానికి సిద్ధంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి**

కవలలు లాంటివని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో గర్ల్స్ హాస్టల్, బాయ్స్ హాస్టల్, లైబ్రరీ రీడింగ్ రూమ్ నిర్మాణాలకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన అనంతరం అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. 1917లో నిజాం పాలనలో ప్రారంభమైన ఉస్మానియా యూనివర్సిటీ.. 1935 సమయానికి నిజాం నవాబును పొగుడుతూ పాడటం కాదు. వందే మాతరం పాడి వినిపించిన పీవీ నరసింహారావు ఈ గడ్డమీద నుంచి ధిక్కార స్వరం వినిపించారు. ఉస్మానియాలో చదువుకునేది గవర్న మెంట్ జాబ్ కోసం కాదు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతిబింబించే అద్దం ఓయూ. ఇక మావల్ల కాదని కాడి కింద పడేస్తే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ఉద్యమ జెండా ఎత్తుకున్నాక పరిస్థితి మారిపోయింది. ఓయూ జేఏసీ కన్వీనర్ గా ప్రొఫెసర్ కోదండరాం అనాడు వ్యవహరించారు. రాజకీయ నాయకులు రాష్ట్రం కోసం ఉద్యమం చేస్తుంటే ప్రజలు వారిని అంతగా విశ్వసించలేదు.

మలిదశ ఉద్యమంలో శ్రీకాంతాచారి అమరుడై మనకందరికి మార్గం చూపించాడు. శ్రీకాంతాచారి ప్రాణార్పణతో ఆ కుటుంబానికి ఒరిగిందేమీ లేదు. కానీ మనలో చలనం తీసుకొచ్చాడు. మళ్లీ ఓయూకు పూర్వ వైభవం తీసుకొస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొ. కోదండరామ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, కార్పొరేషన్ చైర్మన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# నిద్రపోతున్న అధికారులు

- ❖ అక్రమాలను ప్రోత్సహించి... అక్రమాలకు అడ్డాగా ఆదిభట్ల మున్సిపాలిటీ
- ❖ గిఫ్ట్ డీడ్ చేసిన స్థలం అక్రమంగా సీసీ రోడ్డు, ప్రహరీ గోడ
- ❖ లీజ్ డీడ్ చేసి దీనిపై బ్యాంకు లోన్ సైతం ...?



**దశ, రంగారెడ్డి:** మున్సిపల్ స్థలం కాపాడటంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మనకెందుకులే అన్నట్లు చూసీచూడనట్లు మౌనం పా టించడం పట్ల స్థానికంగా పలు అనుమానాలకు తావిస్తోంది. వివరాల్లోకి వెళితే.. ఆదిభ ట్ల మున్సిపాలిటీ పరిధిలోనీ కొంగరకలాన్ లో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ తో పాటు కే న్స్, ఫాక్స్ కాన్ వంటి ఇంటర్నేషనల్ కంపెనీల రాకతో ఈ ప్రాంతం భూముల ధరలకు రెక్కలొచ్చాయి. కొంగరకలాన్ సమీపంలోని శ్లోక కన్వెన్షన్ హాల్ నిర్వాహకులు గతంలో మున్సిపాలిటీకి గిఫ్ట్ డీడ్ చేసిన స్థలాన్ని ఆక్రమించి సీసీ రోడ్డుతో పాటు అక్రమంగా ప్ర హరీ గోడను నిర్మించారు. ఇదంతా 388, 389, 390 సర్వే నెంబర్లు గల భూమిలో 668.31 గజాలు, అదేవిధంగా 680.03 గ జాలు ఈ రెండు కలిపి 1348.34 గజాల స్థ లాన్ని ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2021డిసెంబర్‌లో గిఫ్ట్‌డీడ్ చేశారు. 2021 నవంబర్ లో 726.93 గజాల స్థలాన్ని హెచ్ఎండీఏ కు మార్టిగేజ్ చేసి, 20 23 జూలై 1న హెచ్ఎండీఏ నుంచి రిలీజ్ చేశారు. అనంతరం 2023 సెప్టెంబర్ లో గిఫ్ట్ డీడ్ చేసిన స్థలాన్ని కూడా కలిపి తన భా ర్య పిండి అర్చన పేరున లీజ్ డీడ్ చేశారు. అయితే గిఫ్ట్ డీడ్ చేసిన 1348.34 స్థలం వి లువ సుమారుగా రూ.15 కోట్ల పైమాటే. అయినప్పటికీ మున్సిపల్ అధికారుల చర్య లు మాత్రం శూన్యం. కోట్ల స్థలం అన్యాక్రాం తం అవుతున్నా అధికారులపై సర్వత్రా విమర్శలు గుప్పుమంటున్నాయి.నిబంధనలకు విరుద్ధంగా జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారుల పూర్తిగా విఫలమవుతున్నారు. అక్రమం ఉన్న చోట అందినకాడికి దండుకుని, ఆ తర్వాత అక్రమం అని ఫిర్యాదులొస్తే అటువైపు కన్నెత్తి కూడా చూడరని స్థానికంగా ఆరోపణలు ఉన్నాయి. అయితే గిఫ్ట్ డీడ్ చేసిన స్థలం అక్రమంగా సీసీ రోడ్డు, ప్రహరీ గోడ నిర్మించడమే కాకుండా, శ్లోక యజమాని, తన భార్య పేరిట లీజ్ డీడ్ చేసి దీనిపై బ్యాంకు లోన్ సైతం పొందారు. ఇం త జరుగుతున్న మరి మున్సిపల్ అధికారు లు ఏం చేస్తున్నట్టు అనేది స్థానిక ప్రజలు ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అభివృద్ధి ముసుగులో అక్రమాలను ప్రోత్సహించి మున్సిపా లిటీని అక్రమాలకు అడ్డాగా మార్చవద్దని స్థానికులు కోరుతున్నారు.

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

❖ సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**అబ్దుల్లాపూర్‌మెట్ , ఆగస్టు 25:** అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ గ్రామానికి చెందిన నిరుపేద రైతులకు 1991లో సర్వే నెంబర్ 274, 275, 276, 277, 278, 281లలో 125 ఎకరాలలో 125 మంది సీలింగ్ సర్టిఫికెట్లు ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి తీసుకొచ్చి.. ఈ భూమిలో ఆన్‌లైన్ చేయ్యలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకవడంతో సీపీఎం పార్టీ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ చేసి.. పట్టా పాసు బుక్కులు ఇవ్వాలని బాధిత రైతులు.. సీపీఎం పార్టీ నాయకులు అనాజ్‌పూర్ గ్రామ పంచాయతీ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ హాజరయ్యారు. ధర్నాలో పాల్గొన్న రైతులకు మద్దతు తెలిపి.. ఆ భూమిని పరిశీలించడానికి వెళ్తున్న క్రమంలో సీపీఎం పార్టీ నాయకులు, రైతులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. జాన్ వెస్లీతో పాటు జిల్లాకు చెందిన నాయకులను, రైతులను అరెస్టు చేసి పహాడీ షరీఫ్ పోలీస్‌స్టేషన్ కు తరలించి.. సాయంత్రం 4 గంటలకు వదిలిపెట్టారు. అనంతరం జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. పోలీసులు అత్యుత్సాహంతో రైతుల, నాయకులపై విచక్షణరహితంగా దాడి చేసి ఆడ, మగ అనే తేడలేకుండా అరెస్టులు చేయడం దారుణమన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేమని ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. సీపీఎం నాయకులకు అరెస్టులు, జైలు గోడలు కొత్తేమీ కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టి తీసుకెళ్లి.. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, గుండె శివకుమార్ , ముత్యాల బాల్‌రాజ్ , మహేశ్, రాములు, రంగయ్య, రవి, ఏ మహేశ్, బాటని బాల్‌రాజ్, కట్ట సత్తయ్య, రైతులు తదితరులున్నారు.

## బీసీల ఆరాధ్య దైవం బీపీ మండల్



**దశ సూర్యాపేట ప్రతినిధి:** బీసీల ఆరాధ్య దైవం బీపీ మండల్ అని బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు భద్ర బోయిన సైదులు తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనిమహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు, బీసీలకు స్ఫూర్తిగా,ఆశాజ్యోతి గా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ , తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాగం రాజశేఖర్ యాదవ్, బిసి జేఏసీ నాయకులు మదన చారి, నాగేంద్రబాబు, శ్యామ్, ముత్యం నాగేంద్రబాబు, కూరాకుల శ్యామ్, కిరణ్, కొమ్ము నాగయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లతో కాంగ్రెస్ గెలిచింది

❖ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**దశ, హుజూరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లతోనే అధికారంలోకి వచ్చిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆరోపించారు. బీజేపీ 8 ఎంపీ సీట్లు దొంగ ఓట్లతో గెలిచిందన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు రాజకీయ పరిణతి లేనివని ఆయన విమర్శించారు. కరీంనగర్ ప్రజలకు మహేష్ కుమార్ గౌడ్ క్షమాపణ చెప్పాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలకు నిరసనగా హుజూరాబాద్ బీజేపీ నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసనలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య, మండల అధ్యక్షులు రాముల కుమార్, పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి హిమాయత్ నగర్ డివిజన్ కన్వీనర్ గా గోపిశెటి ప్రమోద్



**దశ, హైదరాబాద్ :** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి హిమాయత్ నగర్ డివిజన్ కన్వీనర్ గా సీనియర్ బిజెపి నేత, ప్రముఖ సేవా కార్యకర్త గోపిశెట్టి ప్రమోద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర నాయకులు ఆలే భాస్కర్ నియామకపు పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు బద్దం మహిపాల్ రెడ్డి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయ రెడ్డి, కె. నర్సింగ్ రావు గౌడ్, సంజయ్ గనాటె, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ తో ప్రాణహాని: సివిల్ కాంట్రాక్టర్ శివ

**దశ, రంగారెడ్డి:** మన్సురాబాద్ బీజేపీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డితో ప్రాణహాని ఉందని దూదిమెట్ల శివ యాదవ్ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కు పిర్యాదు చేసారు. కులం పేరుతో దూషించడమే కాకుండా అసభ్య పదజాలంతో దుర్భాశలాడాడని పిర్యాదు లో పేర్కొన్నారు. గత నాలుగేళ్ళ నుంచి నర్సింహారెడ్డి వద్ద డివిజన్ లో సివిల్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్నానని బాధితుడు శివ తెలిపారు.నాతోనాణ్యత లేని పనులు చేయించుకుంటూ ప్రజల వద్ద లక్షల రూపాయల డబ్బులు దండుకుంటూ నన్ను తీవ్ర ఇబ్బందులకు గురిచేసాడని ఆవేదన వ్యక్తంచేశారు. నాణ్యత లేని కాంట్రాక్టులు నేను చేయను అని చెప్పినందుకు నాకు అర్థ రాత్రి ఫోన్ చేసి నేను చెప్పిన పనులు ఎందుకు చేయవు అని... అసభ్యకరమైన మాటలతో నా తల్లిని దూషించాడమే కాకుండా కులం పేరుతో దుర్భాశలాడని కన్నీరు పెట్టుకున్నారు. నా ఇంటికి గుండాలని పంపించి నన్ను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని వాపోయారు. మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డితో అతని అనుచరులతో ప్రాణహాని ఉందని...వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని పోలీసులు తనకు రక్షణ కల్పించాలని బాధితుడు శివ వేడుకున్నారు.



ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని దండు మైలారం, యాచారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆధునిక ఆర్ .ఓ వాటర్ ఫిల్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి, ప్రజల వినియోగానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లోని రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.-**(దశ, ఇబ్రహీం పట్నం )**

# గుండెపోటుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకం జంగయ్య మృతి

❖ నివాళులు అర్పించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**దశ, మంచాల :** మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకం జంగయ్య సోమవారం రోజు ఉదయం గుండెపోటుతో మరణించారు ఈ విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జంగయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే గుండెపోటు కారణంగా మరణించిన జంగయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని పార్టీ తరపున కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రావుల భాషయ్య నాయకులు కావలి బుగ్గరాములు గుడ్డిమల్ల చంద్రయ్య మార సురేష్ అంతటి రాజు గౌడ్ మాధగోని జంగయ్య గౌడ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ చెరుకు నర్సింహా బుట్టి కృష్ణ మార లక్ష్మణ్ కంబాలపల్లి బుగ్గరాములు ఎన్నిదుల సురేష్ ఆర్ల బీరుమల్లేష్ యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్ నూకం బాలరాజు భాస్కర్ రైనా రాయుడు చీమర్ల గణేష్ ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు

# బజాజ్ కంపెనీ సేవలు మరింత విస్తరింపజేయాలి

❖ ఎఐసిసి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి




**దశ సూర్యాపేట ప్రతినిధి :** సన్ సాయి బజాజ్ కంపెనీ సేవలు మరింత విస్తరింపజేయాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం కలెక్టరేట్ రోడ్డు లో సంసాయి బజాజ్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ 90 సంవత్సరాల పైన బజాజ్ షోరూం కంపెనీ వాళ్లకు అనుభవం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి చకీలం రాజేశ్వరరావు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, నాగుల వాసు, మాజీ కౌన్సిలర్లు వేములకొండ పద్మ, పోలగాని బాలు గౌడ్, మద్దేబోయిన శ్రీనివాస్, కోమరాజు శివ,సంజయ్, బజాజ్ సర్కిల్ హెడ్ రాజేష్ కుమార్, బజాజ్ సర్వీస్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ మోహన్, వినీల రెడ్డి, ఏఎస్ఎం వెంకట బాలాజీ, ఏజీఎం రాజేష్, సర్వీస్ మేనేజర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాలకు కేబుల్, ఇంటర్ నెట్ వైర్ల తొలగింపు

❖ షాద్ నగర్ విద్యుత్ శాఖ డీఈ శ్యామ్ సుందర్ రెడ్డి

**దశ, షాద్ నగర్:** పట్టణంలో విద్యుత్ శాఖ స్తంభాలకు అమర్చిన కేబుల్, ఇంటర్నెట్ కు సంబంధించిన కేబుల్స్, ఇతర పరికరాలను విద్యుత్ శాఖ అధికారులు తొలగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నతాధికారుల సూచన మేరకు వీటిని షాద్ నగర్ పట్టణంలో తొలగిస్తున్నట్లు విద్యుత్ శాఖ డీఈ శ్యామ్ సుందర్ రెడ్డి మీడియాతో పేర్కొన్నారు. కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ కు తెలంగాణ హైకోర్ట్ ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లను ప్రమాదకరంగా కడతామంటే చూస్తూ ఊరుకోమనేలా గట్టిగానే వార్నింగ్ ఇచ్చిన న్యాయస్థానం నేపథ్యంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని చోట్లలో ఇంటర్నెట్, కేబుల్ సంస్థలకు సంబంధించిన వైర్లను తొలగిస్తున్నట్లు అధికారి తెలిపారు. ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా ప్రత్యామ్నాయ చర్యలు విద్యుత్ శాఖ తీసుకోవడం



జరుగుతుందని తెలిపారు. విద్యు శాఖ సిబ్బంది స్తంభాలపై ఎక్కి ఏవైనా మరమ్మత్తులు చేయాలంటే కూడా ఎంతో ఇబ్బందికరంగా మారిందని సొంత శాఖ పనులు కూడా చేసుకోవడం కూడా కష్టంగా ఉందని తెలిపారు. స్తంభాలకు ఇంటర్నెట్ కేబుల్ వైర్లు చుట్టడం ఆ తర్వాత వాటిని అలాగే వదిలేయడం లాంటి సమస్యలు చాలా ఒప్పందం అవుతున్నాయని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు షాద్ నగర్ పట్టణంలో కేబుల్ వైర్లను విద్యుత్ స్తంభాల నుండి వేరు చేసి తొలగిస్తున్నామని డి శ్యాంసుందర్ రెడ్డి మీడియాకు తెలిపారు.